## 44

# అది చేర్చబడదు!

## (13:18)

"అందరును తమ కుడిచేతిమీదనైనను తమ నొసటియందైనను ముద్ర వేయించుకొనునట్లు" అబద్ధ ప్రవక్త చేస్తుంది, మరియు "ఆ మృగము పేరైనను దాని పేరిటి సంఖ్యయైనను గలవాడు తప్ప, క్రయ విక్రయములు చేయుటకు మరి యెవనికిని అధికారము లేకుండునట్లును అది వారిని బలవంతము చేయుచున్నది" అని యోహాను తెలిపాడు (13:16బి, 17). తరువాత అపొస్తలుడు దీన్ని చేర్చుతున్నాడు, "బుద్ధిగలవాడు మృగముయొక్క సంఖ్యను లెక్కింపనిమ్ము; అది యొక మనుష్యుని సంఖ్యయే; ఆ సంఖ్య *ఆరువందల అరువది యారు;* ఇందులో జ్ఞానము కలదు" (18 వ.).

William Barclay ప్రకారం, "లేఖనంలోని మరి ఏ వచనంకంటెను ఈ వచనంమీద మరి ఎక్కువైన ... విస్తరింపజేయబడింది."[1] Robert Mulholland ఏమన్నాడంటే, "ఈ సంఖ్య యొక్క చిక్కుకు 666 కంటె ఎక్కువ పరిష్కారాలు ఉన్నట్టు ఒకడు అనుమానిస్తాడు, కొన్ని యితరమైనవి తెలివిగలవి, అనేకములు నమ్మశక్యము కానివి."[2]

ఇంతకంటె విషయాన్ని యింకా తికమక చేసేది, కొన్ని లేఖనాల్లో వ్యత్యాసమైన వ్రాత: 616. 666 – లేక 616 అనే సంఖ్య యొక్క ప్రాధాన్యత ఏమి? ఈ పాఠంలో, చెప్పబడిన కొన్నింటిని పరిశీలించాక, ఈ సంఖ్యకు సరియైన నమ్మదగిన భావాన్ని ప్రతిపాదిస్తాం.

### కొన్ని అసామాన్య వ్యాఖ్యానాలు

ప్రకటనకు[3] కొనసాగింపబడిన చరిత్ర విధానాన్ని అనుసరించినవారు, ఈ సంఖ్యను ఒక కాల పరిమాణంగా సూచించారు: 666 సంవత్సరాలుగా వ్యాపించిన ప్రాముఖ్యమైన కాలము ఈ మధ్య కాలంలో, అన్య జనాంగం, కథోలిక్ మతం, మహమ్మదీయులు చేర్చబడ్డారు. ఈ ఉద్దేశానికి ఉన్న అనేకమైన ఆక్షేపణలలో ఒకటిగా, పై విశ్వాసాలలో ప్రతి ఒక్కటి 666 సంవత్సరాలకంటె ఎక్కువ కాలం అవలంభింపబడ్డాయి.[4]

ఒక సామాన్యమైన ఉద్దేశమేమంటే, "సాతాను యొక్క మెస్సీయాను" ఈ సంఖ్య రెప్రెసెంట్ చేస్తుంది అనేది. "666కు" ఈ క్రింది రూపాన్ని వినియోగించి ఈ తీర్మానానికి చేరడం జరిగింది:

χξς

ఈ మూడింటిలో మొదటిది గ్రీకులో "చి" అనేది "600" అని అర్థం కావచ్చు. (దీన్ని కొంచెంసేపట్లో వివరిస్తాను.) రెండవది "క్సి" అనే అక్షరం. ఇది "60ని" రెప్రెసెంట్ చేయవచ్చు. మూడవది "సిగ్మా" "6" కొరకు నిలుస్తుంది. ఈ మూడు గ్రీకు అక్షరాలు ఈ విధంగా 666 మొత్తమైయుంటాయి. ఈ ఊహా విధానాన్ని అనుసరించేవారు ఏమంటారంటే, "Chi" మొదటి అక్షరం క్రీస్తు కొరకు నిలుస్తుందట, "sigma" ఈ మాటలో చివరి అక్షరం.[5] ఈ రెండింటికి మధ్య "xi" నిలిచింది – అది వంకర తిరిగిన పాములా ఉందని వారంటారు. కాబట్టి వారేమంటారంటే – ఆ సంఖ్య, క్రీస్తు (మెస్సీయ)ను ఒకవైపు, సర్పాన్ని (అపవాదిని) మధ్యలో చిత్రిస్తుంది: ఈ విధంగా సాతాను మెస్సీయను సూచిస్తుంది. ఈ భావానికి వ్యతిరేకంగా అనేక ఆక్షేపణలలో ఒకటి గ్రీకు గ్రంథంలో 666 **χ ξ ζ** (chi - xi - sigma) అని వ్రాయబడలేదు, అయితే εξακοσιοι εξηκοντα εξ (hexakosioi hexekonta hex - ఆరువందల అరవైయారు) అని.

## జనాభిమానం పొందిన వ్యాఖ్యానం

ఎక్కువ తెలివిగల భావన – అనేకమంది వ్యాఖ్యానకర్తలు ప్రతిపాదించేది ఏమంటే – 666 అనేది ఒక వ్యక్తి యొక్క పేరునుగాని వాని బిరుదునుగాని సూచిస్తుందని. ఈ విధానాన్ని అంగీకరించేవారు "పేరిటి సంఖ్యయైనను," "అది యొక మనుష్యుని సంఖ్యయే" అనే రెండు ప్రయోగాలను బట్టి మనకు అభయమిస్తారు (13:17, 18) ఖచ్చితంగా పరిశుద్ధాత్మ మనస్సులో ఒక ప్రత్యేకమైన నరుడున్నాడనడానికి వారికి సందేహమేమియు లేదు. (రెండవ ప్రయోగాన్ని "అది మనుష్యుని [లేక మానవజాతిని] సంఖ్యయేనని తర్జుమా చేయవచ్చు."[6])

ఈ వ్యాఖ్యానం *gematria* అనే ప్రాచీన సంఖ్యల వర్తింపు మీద ఆధారపడియుంది: "ఒక పేరును లేక తమాషాగా కలిసియున్న భావాలను వ్యక్తపరచడానికి, ఒక పదంలోని అక్షరాలను కలిపిన సంఖ్యావిలువను ఉపయోగించడం."[7] యోహాను దినాల్లో, జనులు అరబిక్ అంకెలను (1, 2, 3. ...)లను ఉపయోగించలేదు. రోమీయులు రోమా అంకెలను ఉపయోగించేవారు. గ్రీసు దేశస్థులును, హెబ్రీయులును వారి అక్షరమాలలోని ప్రతి అక్షరానికి సంఖ్యావిలువలనిచ్చారు. గ్రీకు అక్షరమాలలో, "అల్ఫా" 1కి, "బీటా" 2కి, "గామా" 3కి, అలాగున నిలిచాయి.[8] ఇది ఆంగ్ల భాషలో ఏమైయుండేదో ఊహించడానికి గాను, "A" 1కి, "B" 2కి, "C" 3కి, నిలిచియుండవచ్చు. ఇది నీకు వింతగా తోచవచ్చు; నీవు ఎప్పుడైనా రోమా సంఖ్యలను ఉపయోగించియున్నట్టయితే,[9] అక్షరాలు అంకెలకు మారుగా నిలుస్తాయన్న వాస్తవంతో నీకు పరిచయముండియుంటుంది: "I" 1కి, "V" 5కి, "X" 10కిని వగైరాలు సమములై ఉంటాయి.

*Gematria*ను ఉపయోగించుతూ, "యేసు" (Iησνυσ) అనే గ్రీకు పదం 888కి సమానమైయున్నట్టు Sibylline Oracles[10] ప్రదర్శన యిచ్చారు:

| | | |
|---|---|---|
| I ("iota") | = | 10 |
| η ("eta") | = | 8 |
| σ ("sigma") | = | 200 |
| ν ("omicron") | = | 70 |
| υ ("upsilon") | = | 400 |
| σ ("sigma"[11]) | = | 200 |
| మొత్తం | = | 888 |

గ్రీసు దేశస్థులు *gematria*ను ఆటగా ఉపయోగించేవారు. ఒక ఆటగాడు ఒక పేరును సంఖ్యగా మార్చి[12] మిగిలిన ఆటగాండ్రకు ఆ సంఖ్యనిచ్చాడు, అసలు పేరేదో కనుక్కోమని వారిపై సవ్వాలు విసిరాడు. ఉదాహరణకు, ప్రస్తావించబడిన A-B-C విధానాన్ని ఉపయోగించి David అనే పదం మొత్తం 40కి చేరుకొంటుంది (D = 4, A = 1, V = 22, I = 9, D = 4). ఒక ఆటగానికి "40" అనే సంఖ్య యివ్వబడుతుంది, దానినుండి అసలు పేరు కనుక్కోమని సవాలు చేయబడ్డాడు.

ఈ ఆటలో విశేషమేమంటే, పేరును సంఖ్యలోనికి మార్చడం సులభమైయుండగా, (David లాంటివి "David" = 40) సంఖ్యను అసలు పేరులోనికి మార్చడం బహు కష్టమై యుంటుంది. A-B-C అమరికను ఉపయోగించి "Linda" (12+9+14+4+1) కూడా 40 ఔతుంది. యింకా అనేకపేర్లు యిలాగుంటాయి. ఏ పేరు ప్రతిపాదించినా, లెక్కలేనన్ని "సరియైన జవాబులు" ఉంటున్నందున, అందులో పాల్గొన్నవాడు "గెలిచినట్టు" తెలిసే ఒకే మార్గం చిక్కు సమస్య వేసినవాడు "రైటు" అన్నప్పుడే! మనం ఈ ఆట ఆడడానికి యిష్టపడినట్టయితే, యింతకు అసలు పేరేమైయుందో నిశ్చయంగా తెలిసికొనడానికి ఒకే మార్గం "సరియైన జవాబుకొరకు పేజీ 60 చూడు" అనే నోటు వ్రాసియుంటే, ఉదాహరణకు, తెలిసియుంటుంది.

ఏదికాకపోయినా, యోహాను *gematria*ను ఉపయోగించి – తన పాఠకులకు ఒక విప్పుడు కథను వేసియున్నాడని అనేకమంది వ్యాఖ్యానకర్తలు ఒప్పింపబడ్డారు. ఆ ప్రకారమే, కొన్ని పేజీలవరకు, సంఖ్యల ఆట ఆడే భావంతో నేను వెళ్లబోతున్నాను. దాన్ని ముగించే ముందు, పౌలువలె నేనును "అవివేకంగా మాట్లాడుతున్నట్టు" కన్పించవచ్చు (2 కొరింథీయులకు 11:23; KJV). నా అవివేకంలో నన్ను సహించండి, నాకు ఒక తీవ్రమైన ఉద్దేశముంది.

ప్రకటన 13:18కి సంబంధించి, మనకున్న *gematria* యొక్క తొలి రికార్డు క్రీ.శ. 185[13] ప్రాంతంలో ఐరేనియస్ రచనల్లో ఉంది. 666గా వచ్చే మూడు పేర్లు లేక బిరుదులను ఐరేనియస్ ప్రస్తావించాడు. వాటిలో ఒకటి: *Euanthas* అనే గ్రీకు పదం. అది మనకు యికను ఏలాటి అర్థాన్ని యివ్వదు. ఒకవేళ అది అతని దినాల్లో ప్రసిద్ధిగాంచిన ఒకని పేరైయుండవచ్చు. ఇంకొక గ్రీకు పదం *Lateinos*. దీనికి "లాటిన్ మనిషి" లేక "లాటిన్ వస్తువు" అని అర్థం రావచ్చు (కొన్నిసార్లు అది "లాటిన్ రాజ్యము" లేక "లాటిన్ సామ్రాజ్యము" అని అర్థం చెప్పబడింది).[14] మూడవ ఉదాహరణ Teitan (రోమా

చక్రవర్తియైన "Titus"కు మారుగా ఉన్న పేరు).[15] "ఆ పేరు మనం తెలిసికోవాలని రచయితయే కోరియున్నట్టయితే, అతడు దాన్ని పూర్తిగా వ్రాసియుండేవాడే" అని అంటూ, ఈ మూడింటిలో దేన్ని తీర్మానించాడో దాన్ని చెప్ప ఐరేనియస్ నిరాకరించాడు.[16]

ఇతర అవకాశాలు కూడ తెలుపబడ్డాయి, కాని యిటీవల సంవత్సరాలలో, ఈ "cryptogram" (సంక్షిప్త సమాచారానికి) బహుగా ప్రజాభిప్రాయంగల అభ్యర్థి ప్రఖ్యాతిగాంచని నీరో. 666 నీరోను సూచిస్తుందని కొద్దికంటె ఎక్కువమంది వ్యాఖ్యాన కర్తలు అన్నారు. 666ను నీరోకు సమానం చేయడానికిగాను, కైసరు "Caesar" అనే బిరుదు చేర్చవలసి వచ్చింది. అతని పేరును తేడాగా వాడి, తరువాత అతని పేరును, బిరుదును హెబ్రీలోనికి మార్చితే, ఫలితం యిలా ఉంటుంది:

| | | |
|---|---|---|
| N ("num") | = | 50 |
| e | = | 0[17] |
| r ("resh") | = | 200 |
| o ("waw") | = | 6 |
| n ("nun") | = | 50 |
| | | |
| K ("kaph") | = | 100 |
| a | = | 0 |
| i | = | 0 |
| s ("samekh") | = | 200 |
| e | = | 0 |
| r ("resh") | = | 200 |
| మొత్తం | = | 666 |

ఈ భావాన్ని కలిగియున్నవారు ఏమని నమ్ముతారంటే – చివరి "n" ("nun") వదలిపెట్టినప్పుడు "Neron," ఆ అక్షరాలు 616 లెక్కకు వస్తాయి – ఇది ప్రత్యామ్నాయంగా చదివే లేఖన భాగమైయుంటుంది. వారి మాటల్లో ఉన్న వింతను నీవు ఫీల్ కావచ్చు లేక స్పృశించవచ్చు. "666 మరియు 616గా మరి ఏ యితర పేరును కూడిక చేయవచ్చు?" అని నీవు అడుగవచ్చు.

666 (లేక 616) అనే సంఖ్య నీరోకు చెందిందనేవారితో తగాదా ఆడాలనే కోర్కె నాకు లేదు. ఆ తీర్మానం లేఖనానికి ఏ కీడు చేయదు, తక్కిన లేఖనాలకు వ్యతిరేకంగా ఉండదు, సందర్భానికి అది సరిపోయినట్టు ఉంటుంది.[18] అయినప్పటికీ, యీలాటి సంధింపు విషయంలో నాకు సొంత ఆలోచనలు వేరుగా ఉండడంతో పాటు, ఈ తీర్మానంలో నాకు ప్రత్యేకించిన సమస్యలున్నాయి: (1) పదాల ఉచ్చరణను మార్చి బిరుదులను చేర్చి లేక యితర మార్పులు చేయవలసిన అవసరమేమి? (2) గ్రీకుకు బదులు హెబ్రీ భాషను వాడవలసిన అవసరమేమి?[19] G. B. Caird యిలా అన్నాడు, "యోహాను గ్రీకులో వ్రాస్తూ, తన పాఠకుల మధ్య హెబ్రీ అక్షరమాలకు సంబంధించిన ఎరుకను ఎదురు చూడలేదు."[20] (3) అతి ప్రాముఖ్యంగా, కొందరు పండితులు ఈ

వ్యాఖ్యానాన్ని స్పష్టంగా ఉందని తలంచుతున్నప్పుడు, పూర్వము ప్రకటన గ్రంథ వ్యాఖ్యాన కర్తలలో ఎవరును ఎందుకు ఈ పరిష్కారాన్ని గుర్తింపకపోయారు? “ఉదాహరణకు, 666కు భావమేమో ఐరేనియస్ పలు భావాలను తెలిపాడు, కాని సాధ్యమైనవారిలో కనీసం నీరోను చేర్చలేదు సరిగదా, అది వారిలో ఒక అభ్యర్థి అయ్యుండే అవకాశాన్ని కూడ చూడలేదు.”[21]

ఈ “చిక్కు ప్రశ్నకు” యితర “పరిష్కారాలున్నాయి”: జూలియస్ సీజర్నుండి వెస్పేసియన్వరకు గల చక్రవర్తుల పేర్లు (గ్రీకులో)నుండి తొలి అక్షరాలను తీసికొని 666 వచ్చేలా ఒక రచయిత చేశాడు.[22] డొమిషియన్ యొక్క నాణేలమీదనున్న రాజ బిరుదు విలువను యోహాను సంఖ్యా గణితంలో లెక్కించినట్టు మరొక రచయిత ఉద్ఘాటించాడు.[23]

ప్రకటన భ్రష్టత్వాన్ని ప్రవచిస్తుందనే ప్రధాన ఉద్దేశంగలవారు పరిష్కారంకొరకు పోపుకు సంబంధించిన రోమువైపు మొగ్గు చూపుతారు.[24] *Vicarius filii dei* (“దేవుని కుమారుని యొక్క స్థానంలో”) అని చెప్పబడే వ్రాత, ఆభరణపు అక్షరాలలో పోపు అభిషేకింపబడే ఉత్సవంలో వ్యక్తపరచబడుతుందట. ఈ అక్షరాలు గల ప్రయోగాన్ని రోమన్ అంకెల్లో పెడితే, వాటి మొత్తం 666 అవుతుందట.[25]

Alexander Campbell 1837లో John B. Purcell అనే కథోలిక్ బిషప్పుతో తర్కించినప్పుడు, గ్రీకులో, “లాటిన్ రాజ్యము”[26] అనే ప్రయోగం 666గా లెక్కించబడు తుందని అది కథోలిక్ సంఘాన్నే సూచిస్తుందని క్యాంబెల్ సూచించాడు.[27] ఊహించడం, నూతన సాధన చేయడంలాటివాటిని Purcell చేయకుండ, వేరే దేనిని దానికి బదులు చూపలేకపోయాడు.[28]

(666) కొంత తెలివితేటను ప్రదర్శించి ఆ సంఖ్యను ఎవనికైనా దేనికైనా వర్తింపజేయవచ్చుననే భావానికి నీవు యిప్పటికే వచ్చి చేరుకొనియుండవచ్చు.[29]

666కు సమానమైనట్టు ఊహించబడిన ప్రతి నాయకుల పేర్ల జాబితా అంతం లేనిదైయుంటుందనే చెప్పాలి. ఇక్కడ ఒక చిన్న జాబితా ఉంది: ప్లాటో, చక్రవర్తులలో ఎక్కువమంది (అందులో ప్రత్యేకించి క్రైస్తవుల హింసకు బాధ్యులు), ప్రతి పోపు, ఆయా బిషప్పులు, ఆర్చి బిషప్పులు, మహమ్మదు, అనేకమంది ముస్లిం నాయకులు, ప్రొటెస్టాంట్ సంస్కర్తలలో ఎక్కువమంది,[30] నెపోలియన్ బోనాపార్టే, ఆలివర్ క్రామ్వెల్, హిడెకిటొటో, బెనిటో మసలోని, (హిట్లర్తోపాటు) జోసఫ్ స్టాలిన్, కారల్మార్క్స్, రోనాల్డ్ రీగన్, హెన్రీ కిసింగర్.[31] ప్రజలతోపాటు, ఈ సంఖ్య ఐరోపా కామన్ మార్కెట్టుకు, బెల్జియంలోని మహా గొప్ప కంప్యూటర్కు, లేక యింకేదైనా అపాయకరమైనదాన్ని సూచిస్తున్నట్టు చెప్పబడింది.

William Hendriksen “ఒక పేరులో సంఖ్యా విలువలను చేర్చి వ్యాఖ్యానానికి చేరుకోవాలనే ప్రయత్నం ఎక్కడికీ నడిపించదు ఎందుకంటె అది ప్రతిదానికీ నడిపిస్తునే ఉంటుంది”[32] అని సరిగానే చెప్పాడు. Alan Johnson యిలా వ్రాశాడు,

*Gematria* పద్ధతివలన గత సంవత్సరాలలో ఏర్పడిన అసమ్మతి, తికమకల ద్వారా అది తప్పు దారిలో ఉన్న విషయం సంఘం ఎప్పుడో హెచ్చరిక పొందియుండాలి. ... మృగము యొక్క మోసంగుండా దూసికొనిపోయి – మృగము యొక్క అనుచరులకును గొఱ్ఱెపిల్ల యొక్క అనుచరులకును గల వ్యత్యాసం గ్రహించేలా విశ్వాసులను యోహాను వెలిగింప చూచినట్టయితే (14:1 ff), తాను తేటగా ఫెయిలైనట్టే – అంటే, *gematria* అనే ఆటను మనం ఆడాలని తాను ఉద్దేశించియుంటే.[33]

## అనుగుణమైన వ్యాఖ్యానం

*Gematria* అనేదాన్ని *International Standard Bible Encyclopedia*లో William Smith చర్చించుచుతూ యిలా రాశాడు, "ఒకే ఒక స్పష్టమైన ఉదాహరణ లేఖనంలో ఉంది, మృగము యొక్క సంఖ్య మనుష్యుని సంఖ్యయై ఆరువందల అరువది ఆరైయుంది [ప్రకటన 13:18]."[34] (స్మిత్ చెప్పుకొన్నట్టు) 13:18కి ముందు ప్రకటనలోని సంఖ్యలన్నియు సింబాలికల్‌గా భావార్థం చెప్పాలి, మరియు 13:18కి తరువాత సంఖ్యలన్నీ సింబాలికల్‌గానే వ్యాఖ్యానించాలి, అయితే ఆ ఒక్క వచనాన్ని మాత్రం *gematria* ఆట ఆడాలని పరిశుద్ధాత్మ తీర్మానించుకున్నాడు అని నీకు తట్టుతుందా? అనేకులు అలా నమ్మడం వింతగా లేదా? "మిగిలిన ప్రతి చోట సంఖ్యలు సింబాలికల్‌గా తీసికొనగా, అపొకలిప్సీలో ఎక్కడ కూడా గణిత విధానంలో దాని భావం కనుగొనేలా రచయిత ఉపయోగించలేదని" Baldinger సూచించాడు.[35] విదితమైన ప్రశ్న ఏమంటే: అనుగుణమై యున్నట్టు "666" కూడ సింబాలిక్‌గా తీసికోగలిగి యుండవద్దా?

"666" యొక్క సింబాలిక్ అర్థమేమి? దీన్ని గూర్చి మనం గత పాఠంలో మాట్లాడుకున్నాం, కాని రివ్యూ అవసరమైయుంది: "ఏడు" పరిపూర్ణతను సూచిస్తుంది, ఆరు ఏడింటికి ఒకటి తక్కువైయున్నందున, "ఆరు" అపరిపూర్ణతను లేక కీడును (దుర్మార్గతను) సూచించునదైయుంది. "ఆరుకు" గ్రీకు పదం *hex* ఆ మాట "ఒక దుర్మార్గపు మంత్రము, శాపము" అనే అర్థాన్ని తెచ్చింది. నేడు అనేకులకు "పదమూడు" అనేది ఏ అర్థాన్ని యిస్తుందో అనేకమంది యూదులకు, "ఆరు" అదే అర్థాన్ని యిస్తుండేది. మరల, "ఆరు" అనేది దాదాపుగా ఏడైయున్నందున, "ఆరునందు" మోసము గుప్తమైయుంది. కడకు, "ఆరు" నాశనాన్ని (విపత్తును) (రాబోవుదానిని) ముందుగా తెలుపుతుంది.

ఈ భావాలన్నీ "ఆరు" అను అంకెలో సింబాలిక్ ప్రాధాన్యతగా గుప్తమైయున్నాయి. ఈ భావాలను తిరిగి వల్లించడంవలన తీవ్రపరచుతూ "666కు" చేరుకున్నాం. Mulholland గుర్తించినట్టు, "దర్శనంలో మూడు ముమ్మారులు పలికినవి ఉన్నాయి: పరిశుద్ధుడు, పరిశుద్ధుడు, పరిశుద్ధుడు (4:8), అయ్యో, అయ్యో, అయ్యో (8:13), ఆరు, ఆరు, ఆరు, (13:18). ... గనుక, మృగము యొక్క స్వభావమేమంటే 'సంపూర్ణంగా' (ముమ్మారు) లోపభూయిష్టమైనది (ఆరులు)."[36] Baldinger సంగ్రహంగా యిలా అన్నాడు: "ఆరు! ఆరు! ఆరు! భయానకమైన వినాశనపు గంభీరమైన ప్రకటనవలె అది నశిస్తుంది."[37]

## ముగింపు

ఆది క్రైస్తవులకు దీని అంతటి అర్థమేమి? రోమా సామ్రాజ్యం ఎంతటి భీతినికొల్పేదిగా ఉన్నప్పటికి, చక్రవర్తి పూజను అమలుచేసే అధికారులు దివాలా తీయడానికి విధింపబడిన క్రమంలో నిలిచియున్నారు. అదే వర్తింపు నేడు కూడా చేయవచ్చు: ప్రభువును వ్యతిరేకించే ఎవరైనా, ఏదైనా కడకు దివాలా తీస్తారు. దేవుడే దీనికి హామీ యిచ్చారు, ఒక్కసారి కాదు, మూడుసార్లు! Homer Hailey ఈలాగున రాశాడు,

> … దేవునికిని ఆయన క్రీస్తుకును వ్యతిరేకంగా చేసే ప్రయత్నాలు మరియు మానవ క్రమాలు అన్నీ సంపూర్ణంగా దివాలా తీస్తాయి అనడానికి మృగము యొక్క సంఖ్య ఆరు, ఆరు, ఆరు – నిలుస్తుంది – కడపటి సంపూర్ణమైన అపజయానికిని, దివాలాకును అన్నియు అందరు విధింపబడ్డారు. ఈ వివరణ ప్రకటన యొక్క ఉద్దేశంతోను చర్చనీయాంశంతోను పొందిక కలిగియుంది.[38]

ఇక్కడ ఆదరణ ఉంది; యిక్కడ బలముంది; "ఇక్కడ జ్ఞానముంది" (13:18ఎ).

## ఉపదేశకులకు, సువార్తికులకు నోట్సు

ప్రకటన 13:18 మీద తన పాఠాన్ని "ప్రకటన గణితము" అని Albert Baldinger పిలిచాడు.

---

సూచనలు

[1]William Barclay, *The Revelation of John,* vol. 2, rev. ed., The Daily Study Bible Series (Philadelphia: Westminster Press, 1976), 100. [2]M. Robert Mulholland Jr., *Revelation: Holy Living in an Unholy World,* Francis Asbury Press Commentary, gen. ed. M. Robert Mulholland Jr. (Grand Rapids, Mich.: Francis Asbury Press, 1990), 238. [3]ప్రకటనను కొనసాగించే చరిత్ర పద్ధతికి సంబంధించి నీ జ్ఞాపకాన్ని ఉత్తేజపరచుకొనడానికి గాను "మంచి ప్రారంభం సగం జరిగించినట్టే" అనే పాఠాన్ని ప్రకటన 1వ పుస్తకంలో చూడు. [4]ఈ విధానంలోని అభ్యంతరాల కొరకు "మంచి ప్రారంభం సగం జరిగించినట్టే" అనే పాఠాన్ని ప్రకటన 1వ పుస్తకంలో చూడు. [5]"రక్షకుడు" అనే మాటకు గ్రీకులోని తొలి అక్షరం "sigma"గా నిలుస్తుందని ఈ భావాన్ని నమ్మేవారు తలంచుతారు. [6]13:18పై ఉన్న నోట్సును "మహా మోసగాడు" అనే పాఠంలో చూడు. [7]William Taylor Smith, "Number," in *The International Standard Bible Encyclopedia,* ed. James Orr (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1960), 4:2162. [8]ప్రాథమికంగా "ఆ" "alpha" (α)నుండి "iota" (ι)వరకు 1నుండి 10గా ఉంటాయి. అప్పుడు "kappa" (κ) 20, "lambda" (λ) 30, "mu" (μ) 40 వగైరాలు "rho" (ρ) 100, "sigma" "σ" మాట మధ్యలో దాని రూపం "s" 200, "tau" (τ) 300 వగైరా. ఈలాటి ఏర్పాటుకు మినహాయింపు "sigma" మాటకు చివరలో ఉపయోగింపబడేది (ς) లిష్టులోనికి చేర్చబడి 6గా పని చేస్తుంది. 90 మరియు 900 ప్రత్యేకమైన సింబల్స్ ఉపయోగింపబడ్డాయి. [9]ఈ రోజుల్లో కూడ తేదీలు అప్పుడప్పుడు రోమన్ అంకెల్లో వ్రాయబడతాయి, కొన్ని గడియారాల్లో కూడ రోమన్ అంకెలను వాడతారు. [10]Sibylline Oracles అంటే ప్రాచీన గ్రీకు ఒరకల్స్‌ను అనుకరిస్తూ రోమా సామ్రాజ్య కాలంలో రాయబడిన (దైవ ప్రేరేపితము కాని) రచనలు.

[11]ς అనేది "sigma" రూపమైయుండి అక్షరానికి చివర వాడబడుతుంది. Sibylline Oraclesలో మధ్యలో "sigma" (σ) మరల వాడబడింది. అది "6కు" సమమౌతుంది. [12]"ఎవరి సంఖ్య 545 ఆమెను నేను ప్రేమిస్తున్నాను" అనే రాత పాంపే శిథిలాలలో గోడమీద ఉన్నట్టు ఉదాహరణను చాలమంది వ్యాఖ్యానకర్తలు ప్రస్తావించారు. ఒకానొక వ్యక్తిపై తనకున్న ప్రేమను రచయిత పేర్కొన్నాడు. అదే సమయంలో ఆమె ఎవరో ఎరుగనివారినుండి ఆమెను దాచాడు. [13]ఐరేనియస్ (c. A.D. 140-202) పాలికార్పు యొక్క శిష్యుడు. పాలికార్పు స్ముర్న సంఘ నాయకుడు. ప్రకటన 1వ పుస్తకంలోని "ధనంగల పేద సంఘం" అనే పాఠాన్ని చూడు. *Against Heresies* (5.30.3) అనే తన రచనలో ఐరేనియస్ "666" సూచించాడు. Gnostic అనే తెగకు జవాబుగాను, వివరణగాను *Against Heresies* వ్రాయబడింది. [14]రోము లాటిన్ భాష మాట్లాడినందున, రోమా సామ్రాజ్యమనే అర్థం కొంతమంది తీసికొన్నారు. రోమా చక్రవర్తులలో ఒకనిగా కాకుండ, లాటియం ఆరంభ రాజును యిది సూచిస్తున్నట్టు కొందరు తీసికొన్నారు. ఆలాటి భావం ఐరేనియస్‌కు తట్టియుండకపోయినా, కొందరు దీనిని కథోలిసిజంకు వర్తింపజేస్తారు. [15]టైటస్‌ను గూర్చిన అధిక వివరాలకు ప్రకటన, 1లో "ముఖ్యమైన సూచనలు, ఆశ్చర్యకరమైన గురుతులు" అనే పాఠం చూడు. టైటస్ స్వయంగా యూదులను హింసపెట్టాడు, అతని సహోదరుడైన డొమిషియన్ క్రైస్తవులను హింసించాడు. టైటస్ అనేది కుటుంబం పేరు అయ్యుండవచ్చునని కొందరు తలంచుతారు. [16]Quoted in Henry B. Swete, *The Apocalypse of St. John* (Cambridge: MacMillan Co., 1908; reprint, Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., n.d.), 175. [17]హెబ్రీ అక్షరమాలకు అచ్చులులేవు. గనుక అచ్చులలో ఎక్కువ భాగం "o" సమానంగా ప్రతిపాదించబడతాయి. "O" అనేది మినహాయింపు ఎందుకంటె "waw" అనేదానికి పైగా పెట్టబడడం ద్వారా అది రూపింపబడింది, అది "6కు" సమానం. [18]"నీరో ఉజ్జీవింపజేయబడ్డాడు" – అంటే, డొమిషియన్ అనే వ్యాఖ్యానంతో మొదటి మృగము సరిపోతుంది. [19]గ్రీకు తప్ప హెబ్రీ రోమా అధికారులకు తెలియకున్నందున, అందులోని అర్థం వారు ఎరుగకుండునట్లు హెబ్రీ వాడబడిందని చెప్పుతూ కొందరు ఈ ప్రశ్నకు జవాబిస్తారు. [20]G. B. Caird, *A Commentary on the Revelation of St. John the Divine* (New York: Harper & Row, 1966), 175.

[21]Leon Morris, *Revelation,* rev. ed., The Tyndale New Testament Commentaries (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1987), 38-39. [22]Galbaను చేర్చి Otho, Vitellius పేర్లను పట్టికలోనుండి ఎత్తి వేస్తూ ఈ రచయిత దీన్ని సాధించాడు – జాబితాలో "సరిపోడానికి" తప్ప యిందులో మరి ఏ హేతువు కన్పించదు. ప్రకటన, 1లో "ముఖ్యమైన సూచనలు, ఆశ్చర్యకరమైన గురుతులు" అనే పాఠం చూడు. [23]ఈ రూపం ఏ ఒక్క నాణెంమీద కన్పించకపోయినా, డొమిషియన్ యొక్క పూర్తి బిరుదును తీసికొని అది గ్రీకులోనికి మార్చి, అయిదు యితర మాటలను సంక్షిప్తం చేసి ఈ రచయిత దాన్ని సాధించాడు. [24]"The Latin Man" (లాటిన్ మనిషి) అనే పదాలను పేపసీని గూర్చిన ప్రవచనమని భావించబడింది. [25]రోమా అంకెలతో సమానమైన అక్షరాలు. అక్షరాలు అశ్రద్ధ చేయబడ్డాయి, మరియు "u" "v" గా భావించబడింది. *Theos eimi epi gaies* ("I am God on earth" – "నేను భూమిపై దేవుడను") అని అర్థమిచ్చే ప్రయోగంలో గ్రీకు అక్షరాలతో అలాటి ఆట ఆడబడింది. [26]గ్రీకులో ఆ ప్రయోగం *e Latine Basileia*. మొదటి రెండు "e"లు "eta"లు (η), వాటిలో ప్రతిదాని విలువ 8 అయ్యుంటుంది, చివరి "e," "epsilon" (ε), విలువ 5. [27]అదే ఆట *ekklesia Italika* అంటే "ఇటాలియన్ సంఘం" అని అర్థమిచ్చే మాటలతో ఆడవచ్చు. నీవు దీన్ని కూడదలచుకుంటే, "lambda" (λ) తరువాత "e" అనేది "eta" (η), విలువ 8, తక్కిన "e" లు "epsilon" (ε), వాటిలో ప్రతిదాని విలువ 5. [28]*A Debate on the Roman Catholic Religion* (Nashville: McQuiddy Printing Co., 1914), 287-88. [29]"దేవుని ఉగ్రత" *(orge theou)* అనేది 666 అవుతుందని ఒకానొకడు కనిపెట్టాడు. మరొకడు *arnoume* అనే మాటతో 666కు చేరుకున్నాడు దీన్ని కనిపెట్టినవాని అభిప్రాయమేమంటే, ఈ గ్రీకు మాటకు అర్థం "I deny" నేను కాదంటున్నాను కాబట్టి అది గ్రీకు నామాన్ని కాదన్నదానికి నిలుస్తుంది అని. [30]కథోలిక్స్ అదే ఆటను ఆడారు.

[31]ఇది ఎక్కువ భాగం జరుగకపోయియుండవచ్చు, "666" ఒక ప్రత్యేకమైన వ్యక్తి కొరకు నిలిచియుండనట్టయితే, యోహాను పాఠకుల కాలంలోను సాధారణంగా ఎవడో ఒక్కడైయుండవచ్చు. [32]William Hendriksen, *More Than Conquerors* (Grand Rapids, Mich.: Baker Book House, 1954), 273. [33]Alan Johnson, *Revelation,* The Expositor's Bible Commentary, gen. ed. Frank E. Gaebelein (Grand Rapids, Mich.: Regency Reference Library, Zondervan Publishing House, 1981), 12:534. [34]Smith, 2162. [35]Albert H. Baldinger, *Preaching From Revelation: Timely Messages for Troubled Hearts*

(Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1960), 74. [36]Mulholland, 239. [37]Baldinger, 75. [38]Homer Hailey, *Revelation: An Introduction and Commentary* (Grand Rapids, Mich.: Baker Book House, 1979), 299.

---

## రివ్యూ మరియు చర్చ కొరకైన ప్రశ్నలు

1. "666ను" గూర్చి వింతైన భావాన్ని నీవెప్పుడైనా విన్నావా?
2. పాఠంలో ముందుగా ప్రస్తావించబడిన "అసాధారణమైన" మార్గాలను, వాటిలో ప్రతిదానియందు ఉన్న కొన్ని సమస్యలను చర్చించుము.
3. యోహాను దినాల్లోని జనులు అక్షరాలకు సంఖ్యావిలువలను ఎందుకు ఆరోపించారు?
4. "యోహాను యొక్క చిక్కు ప్రశ్న" అని అనేకులు భావించేదానికి అనేకుల అభిమానం పొందిన పరిష్కారమేమి?
5. మరి యింకా ఏ యితర పరిష్కారాలు తెలుపబడ్డాయి?
6. "ఆరు"కు గల సింబాలిక్ అర్థం ఏమి? సంఖ్య మూడు సార్లు ప్రస్తావించడంలో గల విశేషమేమిటి?
7. "666ను" సింబాలిక్‌గా వ్యాఖ్యానించితే, మొదటి శతాబ్దంలోని క్రైస్తవులకు దాని సందేశమేమి? నేడు మనకు దాని సందేశమేమి?